


## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1862:** ఆంగ్ల భౌతిక, రసాయన శాస్త్రవేత్త విలియం హెన్రీ బ్రాగ్ జననం (మ.1942).
- **1843:** హెమియోపతీ వైద్యశాస్త్ర పితామహుడు శామ్యూల్ హనెమాన్ మరణం (జ.1755).
- **1982:** విప్లవకవి చెరబండరాజు మరణం (జ.1944). (చిత్రంలో)
- **1961:** అమెరికా రచయిత, నోబెల్ పురస్కార గ్రహీత, పాత్రికేయుడు ఎర్నెస్ట్ హెమింగ్‌వే మరణం (జ.1899).
- **1965:** తెలుగు హాస్య నటుడు కృష్ణ భగవాన్ జననం.
- **1995:** సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు, దూరవిద్య ప్రముఖుడు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి గడ్డం రాంరెడ్డి మరణం (జ.1929).
- **2002:** నాదస్వర విద్వాంసుడు దోమాడ చిట్టబ్బాయి మరణం (జ.1933).


విలియం హెన్రీ బ్రాగ్


శామ్యూల్ హనెమాన్


చెరబండరాజు


ఎర్నెస్ట్ హెమింగ్‌వే


కృష్ణ భగవాన్


గడ్డం రాంరెడ్డి


దోమాడ చిట్టబ్బాయి

రిపబ్లిక్ స్పోర్ట్స్

## శాన్ ఫ్రాన్సిస్కోపై విజయం..
# ప్లేఆఫ్స్ రేసులోనే సియాటెల్ ఆర్కాస్

మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో నాలుగో స్థానం కోసం సియాటెల్ ఆర్కాస్ రేసులో నిలిచింది. కీలక మ్యాచ్లో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్పై సియాటెల్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కో నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సియాటెల్ ఆర్కాస్ ఆరు వికెట్లను కోల్పోయి 19.3 ఓవర్లలో 169 పరుగులు చేసి విజయం సాధించింది. షిమ్రోన్ హెట్మయెర్ (78లి) హాఫ్ సెంచరీతో తన జట్టును గెలిపించాడు. షాయన్ జహంగీర్ (36) రాణించాడు. శాన్ ఫ్రాన్సిస్కో బౌలర్లలో జేవియర్ బార్ట్ 2.. లియామ్ ప్లంకెట్, రొమారియో షెఫర్డ్, కరీమా గోర చెరో వికెట్ తీశారు.



### తొలి ఓవర్లోనే శాన్ ఫ్రాన్సిస్కోకు ఎదురుదెబ్బ..

తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కోకు మొదటి ఓవర్ లోనే ఎదురుదెబ్బ తగిలింది. మాథ్యూ షార్ట్ (2)ను సియాటెల్ బౌలర్ హర్మీత్ సింగ్ నాలుగో బంతికే ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఫిన్ అలెన్ (23), జేక్ ఫ్రేజర్ (35), సంజయ్ కృష్ణమూర్తి (41), సీఫెర్ట్ (31), హసన్ ఖాన్ (14లి), రొమారియో షెఫర్డ్ (13లి) రాణించడంతో శాన్ ఫ్రాన్సిస్కో పోరాడే స్కోరును చేయగలిగింది. సియాటెల్ బౌలర్లలో ఆయాన్ దేశాయ్ 2.. హర్మీత్, వాఖర్, రజా చెరో వికెట్ తీశారు. ఇప్పటికే శాన్ ఫ్రాన్సిస్కో క్వాలిఫై అయిన సంగతి తెలిసిందే. అయితే, అగ్రస్థానంపై కన్నేసిన ఆ జట్టుకు ఈ ఓటమి కాస్త ఇబ్బందికరమే అవుతుంది. ప్రస్తుతం 12 పాయింట్లతో టాప్లోనే ఉన్న శాన్ ఫ్రాన్సిస్కోకు వాషింగ్టన్ ఫ్రీడమ్ (12) నుంచి తీవ్ర పోటీ ఎదురుకానుంది.

## 'హరి హర వీరమల్లు' ట్రైలర్ టైమ్ ఫిక్స్..
# దర్శకుడిని అభినందించిన పవన్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. ఈ సినిమా అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీని ట్రైలర్ విడుదల వివరాలను టీమ్ పంచుకుంది. జులై 3 ఉదయం 11.10 గంటలకు ఇది విడుదల కానున్నట్లు తెలిపింది. పవన్కల్యాణ్ ఈ ట్రైలర్ చూసి ఎంజాయ్ చేస్తోన్న వీడియోను పంచుకుంది. ఆ వీడియో చివర్లో పవన్ దర్శకుడిని అభినందించారు. 'చాలా కష్టపడ్డావ్..' అంటూ ఆత్మీయంగా హత్తుకున్నారు. "తుపాను వెనక ఉండే శక్తి.. ట్రైలర్ చూశాక పవన్ కూడా తన ఉత్సాహాన్ని అదుపు చేయలేకపోయారు" అని నిర్మాణ సంస్థ తెలిపింది. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్తో కలిసి పవన్ ఈ ట్రైలర్ను వీక్షించారు. ఈ సినిమాని క్రిష్ కొంతభాగం తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రొడ్యూసర్ రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలిభాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ పేరుతో విడుదల కానుంది.

# ఆ విషయంలో ఐశ్వర్య సలహా పాటిస్తాను:అభిషేక్ బచ్చన్



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అభిషేక్ బచ్చన్కు సంబంధించి ఎప్పుడూ ఏదో వార్త నెట్టింట ప్రచారం అవుతూనే ఉంటుంది. వాటికి ఆయన సమాధానం చెప్పినప్పటికీ రూమర్స్ మాత్రం కొనసాగుతూనే ఉంటాయి. నెగెటివిటీని ఎదుర్కోవడంలో తన భార్య ఐశ్వర్య ఇచ్చే సలహాను పాటిస్తానని తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "నా చుట్టూ ఉన్నవారు సంతోషంగా ఉండాలని కోరుకుంటాను. కానీ, కొన్నిసార్లు కఠినంగానూ ఉండాలని కాలం మనకు నేర్పుతుంది. ఒక నటుడిగా అలా ఉండడం నాకు కుదరదు. అలా ఉంటే ఆ ప్రభావం నా కెరీర్ మీద పడుతుంది. అది ఆర్టిస్టులకు సవాలుగా మారుతుంది. ఎన్ని విమర్శలు ఎదురైనా నలుగురిని సంతోషపెట్టాలనే మనస్తత్వం నాది. ప్రతికూల సమీక్షలు, నెగెటివ్ విషయాలు చెప్పే వారిపై కూడా దృష్టిపెడతాను. నాపై వచ్చే నెగెటివిటీని ఎదుర్కోవడానికి ఐశ్వర్య ఇచ్చే సలహాను పాటిస్తాను. 'వాటి గురించి ఆలోచించకపోతే.. తప్పుడు వార్తలు మనపై ఎలాంటి ప్రభావం చూపవు. పాజిటివ్ విషయాలపై మాత్రమే దృష్టిపెట్టండి. దానివల్ల చాలా ఉపయోగం ఉంటుంది' అని ఐశ్వర్య నాకు సలహా ఇచ్చింది. ఇప్పటికీ అదే ఫాలో అవుతుంటాను" అని అభిషేక్ చెప్పారు. తాను ఒంటరిగా ఎక్కువ రోజులు ఉండడాన్ని ఇష్టపడనన్నారు అభిషేక్. "నటుడిగా బిజీగా గడుపుతున్నప్పటికీ అప్పుడప్పుడు మనకోసం కూడా సమయం కేటాయించుకోవాలి. ఏకాంత క్షణాలను ఆస్వాదించాలి. అది చాలా ముఖ్యం. అలాగని నేను ఎక్కువ రోజులు ఒంటరిగా, కుటుంబాన్ని చూడకుండా ఉండలేను. నాకు మాట్లాడడానికి మనిషి కావాలి. ఇంట్లో మేమంతా కలిసే ఉంటాం. సరదాగా గడుపుతుంటాం" అని చెప్పారు. ప్రస్తుతం అభిషేక్ బచ్చన్ 'కాళిధర్ లాపత' ప్రచారంలో బిజీగా ఉన్నారు. 'జీ 5' వేదికగా జులై 4 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. అనాథ పిల్లల చుట్టూ తిరిగే కథగా ఇది రూపొందింది. 'కరుపు దురై' అనే తమిళ సినిమాకు రీమేక్ రానుంది.

రిపబ్లిక్ సినిమా CINEMA

# ఆ పాటకు డ్యాన్స్.. రజనీకాంత్ ఎంతో కష్టపడ్డారు: అనిరుధ్



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ నటిస్తోన్న చిత్రం 'కూలీ'. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'చికిటు..' అనే పాటను విడుదల చేసిన విషయం తెలిసిందే. హుషారైన ఆ గీతంలో రజనీ మరోసారి తన హుక్ స్టెప్పులతో అదరగొట్టారు. ఈ పాటలో డ్యాన్స్ కోసం రజనీకాంత్ ఎంతో కష్టపడ్డారని మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ తెలిపారు. "ఇందులో వింటేజ్ రజనీకాంత్ను చూస్తారు. ఆ పాటకు డ్యాన్స్ వేయడం కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. సవాలుగా తీసుకొని అద్భుతంగా చేశారు. రజనీకాంత్ ఎప్పుడూ షూటింగ్కు ముందు పాటలు వినరు. ఇప్పటివరకూ హుకుమ్ పాట తప్ప మరోదాన్ని వినలేదు. కానీ, కూలీలో 'చికిటు..' పాట ముందే విన్నారు. ఆ పాటలో ఆయన డ్యాన్స్ చూస్తే ఎంత ఎంజాయ్ చేశారో తెలుస్తుంది. తన వింటేజ్ స్టైల్లో డ్యాన్స్ వేశారు. ఆ విజువల్స్ చూసి మేం ఆశ్చర్యపోయాం. 30 ఏళ్ల క్రితం రజనీ ఎలా డ్యాన్స్ వేశారో ఇప్పుడు కూడా అలానే వేశారు" అని అనిరుధ్ చెప్పారు. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ గా 'కూలీ' రానుంది. నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఐటమ్ సాంగ్లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిరాఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## ఇంటి చిట్కాలు

# ఏం తిన్నా జీర్ణమవ్వకుండా గ్యాస్ పట్టేసినట్లుగా ఉంటుందా,

7 రోజుల పాటు 7 డ్రింక్స్ తాగితే ప్రాబ్లమ్ దూరమవ్వడమే కాకుండా మలబద్ధకం వంటి సమస్యలు దూరం

కొన్నిసార్లు ఏం తాగినా, తిన్నా కూడా కడుపు మొత్తం ఉబ్బినట్లుగా ఉంటుంది. ఇలాంటప్పుడు ఏవేవో మెడిసిన్ తీసుకుంటారు. అలా కాకుండా ఇంట్లోనే సమస్యని మళ్లీ రాకుండా చేసేందుకు కొన్ని డ్రింక్స్ హెల్ప్ చేస్తాయని హెల్త్ స్పీకర్ చెబుతున్నారు.

కొంతమందికి కొన్ని ఫుడ్స్ పడవు. మరికొంతమందికి ఏం తిన్నా అరగవు. కడుపు మొత్తం నిండినట్లుగా, ఉబ్బినట్లుగా ఉంటుంది. కడుపులో గ్యాస్ చేరడం వల్ల ఇలానే అనిపిస్తుంది. ఇది ఎక్కువగా ఫుడ్ తిన్నప్పుడు, ఏదైనా తిన్న ఆహారం పడకపోవడం వల్ల అనిపిస్తుంది. పుల్లని త్రేన్పులు వస్తాయి. ఎక్కడ కూర్చోలేరు. నిల్చోలేరు. చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. దీనికి మెడిసిన్ బదులు కొన్ని హెర్బల్ డ్రింక్స్, అది కూడా ఇంట్లోనే తయారుచేసే డ్రింక్స్ హెల్ప్ చేస్తాయి. సాధారణంగా ఇన్ఫ్యూజ్డ్ డ్రింక్స్, డీటాక్స్ డ్రింక్స్ చాలా సమస్యల్ని దూరం చేస్తాయి. అందులో అజీర్ణం, బ్లోటింగ్ కూడా ఒకటి. ఇన్ఫ్యూజ్డ్ అంటే మనం ఏదైనా పదార్థాన్ని తీసుకుని నీటిలో నానబెట్టి ఆ నీటిని మరుసటి రోజు తాగడం. బ్లోటింగ్ సమస్యకి కూడా ఈ ఇన్ఫ్యూజ్డ్ డ్రింక్స్ హెల్ప్ ఛేస్తాయి.





### వాము నీరు

వాము నీరు కూడా అసిడిటీ, గ్యాస్ని తగ్గించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తాయి. వాము నీరు ఎంజైమ్స్ ప్రేరేపిస్తాయి. దీని వల్ల ఫుడ్ ఈజీగా హెల్ప్ చేస్తాయి. వాములోని సమ్మేళనాలు గ్యాస్, ఉబ్బరం కలిగించే ప్రేగుల్లోని గ్యాస్ని తగ్గిస్తాయి. వాములోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థలో మంటని తగ్గిస్తాయి.

దీనికోసం



ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో టీ స్పూన్ వేసి వాము గింజలు వేసి రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగపున ఈ నీటిని తీసుకోండి. వాముని నీటిలో మరిగించి తీసుకోవచ్చు. వాము పొడిని కలిపి కూడా తీసుకోవచ్చు.

### పుదీనా, అల్లం నీరు



ఈ నీరు తాగడం వల్ల కడుపులోని సమస్యల తగ్గుతుంది. ఇన్ఫ్లమేషన్ తగ్గి కడుపులోని కండరాలు బాగా పనిచేస్తాయి. పుదీనా జీర్ణక్రియని మెరుగ్గా చేసి గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. పుదీనాలోని మెంథాల్ జీర్ణ వ్యవస్థలోని కండరాలని సడలించి గ్యాస్, ఉబ్బరాన్ని ఉపశమనాన్ని కలిగిస్తాయి. అల్లంలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణక్రియని ఈజీగా మారుస్తాయి. ఉబ్బరాన్ని తగ్గిస్తాయి.

దీనికోసం

కొన్ని పుదీనా ఆకుల్ని వేడి నీటిలో వేసి 5 నుంచి 10 నిమిషాలు నాననివ్వాలి. ఇందులోనే అల్లం ముక్కని వేసి మరిగించి గోరువెచ్చగా అయ్యాక తాగాలి.

### చమోమిలే టీ



ఈ టీని తాగడం వల్ల బ్లోటింగ్ తగ్గుతుంది. గట్ హెల్త్ మెరుగ్గా మారుతుంది. చమోమిలే టీలో జీర్ణక్రియకి హెల్ప్ చేసే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీస్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇందులో ఉబ్బరం, గ్యాస్ సమస్యల్ని తగ్గిస్తాయి. ఇందులోని నూనెలో జీర్ణ వ్యవస్థలో వాయువుని తగ్గించి బ్లోటింగ్ని తగ్గిస్తాయి. ఈ టీని తీసుకోవడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్ తగ్గుతాయి. కడుపునొప్పి, జీర్ణ సమస్యల్ని దూరం చేస్తాయి.

### జీలకర్ర నీరు



జీలకర్ర నీరు కూడా జీర్ణ వ్యవస్థని మెరుగ్గా మారుస్తుంది. బాడీ మెటబాలిజాన్ని పెంచుతుంది. కడుపులోని గ్యాస్ని బయటికి పంపిస్తుంది. జీలకర్ర నీటిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కడుపులోని మంటని తగ్గించి గ్యాస్, అజీర్ణం, ఉబ్బరాన్ని తగ్గిస్తాయి . జీలకర్ర నీటిని తాగితే జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. జీలకర్రలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కడుపులోని మంటని తగ్గించి ఉబ్బరం, ఉపశమనాన్ని కలిగిస్తాయి. గ్యాస్ ఏర్పడటాన్ని తగ్గించి అజీర్ణాన్ని దూరం చేస్తాయి. దీనికోసం ఓ గ్లాస్ నీటిలో ఓ టీస్పూన్ జీలకర్ర వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని మరిగించి గోరువెచ్చగా అయ్యాక తాగాలి.

### దాల్చిన చెక్క టీ



దాల్చిన చెక్క టీని తీసుకోవడం వల్ల గ్యాస్ తగ్గుతుంది. జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణ సమస్యలు తగ్గుతాయి. దాల్చిన చెక్క టీ జీర్ణ ఎంజైమ్స్ ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. బ్లోటింగ్ తగ్గుతుంది. దాల్చిన చెక్క టీ గ్యాస్, ఉబ్బరం కలిగించి బ్యాక్టీరియాని తగ్గిస్తుంది. బ్లోటింగ్‌కి చెక్ పెడుతుంది. దీనికోసం ఓ కప్పు నీటిలో కొద్దిగా దాల్చిన చెక్క వేసి మరిగించాలి. లేదా పావు టీ స్పూన్ పొడి వేసి ఆ నీటిని తాగాలి.

### ధనియాల నీరు

ఇది కూడా జీర్ణ సమస్యల్ని తగ్గించి గ్యాస్ని బయటికి పంపిస్తుంది. ధనియాల నీటిలోని కొన్ని సమ్మేళనాలు జీర్ణ ఎంజైమ్స్ని ప్రేరేపించి జీర్ణక్రియకి హెల్ప్ చేస్తాయి. బ్లోటింగ్ని తగ్గిస్తాయి. ఈ నీరు పేగు కదలికల్ని మెరుగ్గా చేసి మలబద్ధకం, ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. ఈ నీటిలోని యాంటీస్పాస్మోడిక్ గుణాలు జీర్ణ వ్యవస్థలోని కండరాల నొప్పుల్ని తగ్గించి బ్లోటింగ్ని తగ్గిస్తాయి. దీనికోసం రాత్రంతా ధనియాలని నానబెట్టిన నీటిని ఉదయాన్నే తాగొచ్చు. లేదా ధనియాలని నీటిలో మరిగించి ఆ నీటిని తాగొచ్చు.

### సోంపు నీరు

సోంపు నీటిని తీసుకోవడం వల్ల గ్యాస్ రిలీజ్ అవుతుంది. డైజేషన్ బాగుంటుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు సమస్యని తగ్గిస్తాయి. సోంపు నీరు బ్లోటింగ్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియని మెరుగ్గా చేసి గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యల్ని తగ్గిస్తాయి. సోంపు గింజల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు జీర్ణవ్యవస్థ కండరాలని సడలించడానికి హెల్ప్ చేస్తాయి. ఈ కారణంగా ఆహారం జీర్ణమవుతుంది. సోంపు గింజలు గ్యాస్, ఉబ్బరాన్ని కలిగించే అదనపు గాలిని విడుదల చేస్తాయి. దీనికోసం ఓ గ్లాసు నీటిలో ఓ టీ స్పూన్ సోంపు గింజల్ని వేసి రాత్రంతా నాననివ్వాలి. మరుసటి రోజు ఉదయం, నీటిని వడకట్టి పరగడపున తాగాలి. లేదా నీటిని వేడి చేసి అందులో సోంపు గింజల్ని వేసి 5 నుంచి 10 నిమిషాల పాటు మరిగించి వడకట్టి తాగాలి.